# ఆదిలాబాద్ వార్త

అదిలాబాద్, మంచిర్యాల, అసిఫాబాద్, నిర్మల్,

ఆదివారం 23, జులై 2023 | 8 పేజీలు


## సిఎంఆర్ ప్రక్రియను త్వరగా పూర్తిచేయాలి



2 లో..

*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త :*
సిఎంఆర్(సిస్టం మిల్లుడ్ రైస్) ప్రక్రియను త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. శనివారం జిల్లాలోని సమీకృత జిల్లా శాఖల కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డి.మధుసూదన్ నాయక్‌తో కలిసి జిల్లా పౌరసరఫరాల శాఖ, రైస్ మిల్లర్లతో సిఎంఆర్ నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహించారు.



వివరాలు 2 లో..

# పేరుకున్న చెత్త, ప్రబలుతున్న వ్యాధులు

- గ్రామాల్లో విజృంభిస్తున్న విష జ్వరాలు
- కొంత మంది గ్రామ సర్పంచ్‌లు డ్రైవర్లుగా మారుతున్న వైనం



*ఆదిలాబాద్, ప్రభాతవార్త*
అసలే వర్షాకాలం కావడం దీనికి తోడు రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీ గ్రామ పారిశుద్ధ్య కార్మికులు సమ్మె బాట పట్టడంతో గ్రామపంచాయతీల్లో పారిశుద్ధ్యం పనులు ఎక్కడికక్కడే నిలిచిపోవడంతో పలు గ్రామాల్లో విష జ్వరాలు విజృంభిస్తున్నాయి. దీంతో కొందరు గ్రామ సర్పంచ్‌లు ట్రాక్టర్లకు డ్రైవర్లుగా మారి ప్రైవేట్ కార్మికులతోపారిశుద్ధ్య పనుల్లో నిమగ్నమై చెత్తను తొలగించి శభాష్ అనిపించుకుంటున్నారు. గ్రామాల్లో ఎక్కడబడితే అక్కడ చెత్త పేరుకుపోవడంతో కొన్ని పల్లెలు కంపు కొడుతున్నాయి. దీంతో గ్రామ వాసులు ముక్కుకు గుడ్డను అడ్డం పెట్టుకోని తిరుగుతున్న వైనం జిల్లాలోని ఆయా గ్రామాల్లో కనిపిస్తున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీ గ్రామ పారిశుద్ధ్య కార్మికులు జూలై 6 నుండి సమ్మె బాట పట్టడంతో గ్రామపంచాయతీల్లో పారిశుద్ధ్య పనులు ఎక్కడికక్కడే నిలిచిపోవడంతో పలు గ్రామా ల్లో విష జ్వరాలు విజృంభి స్తున్నాయి.

# జలదిగ్బంధంలో.... గ్రామాలు



వివరాలు 2 లో..



రుయ్యాడి, సఖినాపూర్, కప్పర్‌దేవి గ్రామాల్లో కూలిన ఇండ్లు

వరదనీటితో కొట్టుకపోయిన తలమడుగు బిడ్జి

దెబ్బతిన్న పత్తి పంట

*ఆదిలాబాద్, ప్రభాతవార్త:*
గత నాలుగు రోజులుగా వర్షాలు దంచికొడుతున్నాయి. దీంతో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. వర్షాల ఉధృతికి లోతట్టు ప్రాంతాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రధాన రహదారులనను సైతం ముంచెత్తుతున్నాయి. దీంతో ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. జిల్లా కేంద్రంలోని తాటిగూడ, భాగ్యనగర్, తిలక్‌నగర్, మావలలోని మీడియా కాలనీలో భారీ వర్షాలతో వర్షపునీరు ఇండ్లలోకి చేరుకుంది. అలాగే తలమడుగు మండలంలోని పలు గ్రామాలు జల దిగ్బంధంలో చిక్కుకుపోయాయి. ఆయా గ్రామాలకు రాకపోకలు నిలిచిపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.తలమడుగు, కొత్తూర్, సుంకిడి, లింగి, ఖోడద్, దేవాపూర్, డొర్లి, ఝరి గ్రామాల్లోని బ్రిడ్జిలపై వరద నీరు ప్రవహించింది. దీంతో ఆయా గ్రామాలు కు రాకపోకలు నిలిచిపోయాయి.అలాగే సఖినాపూర్, కప్పర్‌దేవి, రుయ్యాడి గ్రామాల్లోని ఇండ్లు కూలిపోయాయి. అలాగే మేకలు, గొర్రెలు కొట్టాలు నేలమట్టామ య్యాయి.

3లో...

జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి

ఎల్లపల్లి గ్రామస్థులతో ఓటు వేయిస్తూ అవగాహన కల్పిస్తున్న వరుణ్‌రెడ్డి

# ఈవీఎంలతో గ్రామస్థులకు ఓటు హక్కుపై .. అవగాహన

2 లో..



*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*
నూతన కలెక్టరేట్ సమీపంలో గల ఎల్లపల్లి గ్రామస్థులకు శనివారం రోజు ఈవీఎంలతో ఓటు హక్కు వినియోగంపై జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి అవగాహన కల్పించారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలతో ఓటుహక్కు వినియోగంపై, ఓటర్లకు ఓటు ఎలా వేయాలో తెలుపారు. బూత్‌లెవల్ అధికారులు ప్రత్యేక వాహనాలతో ఇంటింటికి వెళ్లి ప్రచారం చేస్తారని, 18 ఏళ్లు నిండిన వారిని గుర్తించి ఓటరుగా నమోదు చేయాలని, సవరణలు, మార్పులు, చేర్పులు ఏమైనా ఉన్నట్లయితే పూర్తి చేయాలని సూచనలు చేశారు.



రాష్ట్ర డిజిపి అంజనీ కుమార్

# ప్రజల భద్రతపై ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండాలి

*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త :*
ప్రజల భద్రత విషయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని రాష్ట్ర డీజిపి అంజనీ కుమార్ పోలీస్ అధికారులకు సూచించారు. నెలవారి సమీక్షలో భాగంగా శనివారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

# ఆదర్శనగర్ ప్రాంతంలో పర్యటించిన మున్సిపల్ చైర్మెన్ ఈశ్వర్

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

జిల్లా కేంద్రంలోగత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో డ్రైనేజీ, రోడ్డు సమస్య గురించి వార్డు నెంబర్ 15 ఆదర్శనగర్ మసీదు ప్రాంతంలో శనివారం మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్ పర్యటించారు. కాలనీ వాసులకు ఉన్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా డ్రైనేజీ, రోడ్డు సమస్య గురించి వివరించారు. ఆ ప్రాంతంలో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేని కారణంగా వర్షపు నీరు కాలనీ రోడ్లపై నిలిచి పోవడంతో కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తక్షణమే జేసీబీ సహాయంతో



తాత్కాలికంగా డ్రైనేజీ పనులు దగ్గరుండి చేయించారకు. వర్షాలు తగ్గిన తర్వాత రాష్ట్ర మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి సహాయ, సహకారాలతో డ్రైనేజీ, సిసిరోడ్డు నిర్మాణం అభివృద్ది పనులు చేపట్టి, ప్రజల సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తాం అన్నారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన మున్సిపల్ కార్యాలయం టోల్ ఫ్రీ నెంబర్‌కి 7993396793కి కాల్ చేసి సమాచారం అందించాలని 24 గంటలు సేవలు అందుబాటులో ఉంటా యని తెలిపారు. కమీషనర్ సివి ఎన్ రాజు, ఏఈ హరి భువన్, సానిటరి ఇన్స్‌పెక్టర్ దేవిదాస్, కాంట్రాక్టర్ ఫుర్ఖన్, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# డబుల్‌బెడ్‌రూమ్‌ల ఇండ్ల నిర్మాణం నాసిరకంగా చేపట్టారు

**- స్లాబ్ పెచ్చులు ఊడుతున్న వైనం**

**- ఆప్ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ సయ్యద్ హైదర్**

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

నిర్మల్ జిల్లా కేంద్రంలోని బంగల్‌పేట్ సమీపంలో గల నాగనాయిపేట్ వద్ద నిర్మించిన డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు పూర్తిగా నాసిరకంగా చేపట్టారని నిర్మల్ జిల్లా ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ సయ్యద్ హైదర్ పేర్కొన్నారు. శనివారం రోజు ఆయన ఆప్



నాయకులతో కలిసి డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లను సందర్శించి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం హయాంలో కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో నాసిరకంగా నిర్మాణాలు చేపట్టారని అన్నారు. స్లాబ్ పైభాగం పెచ్చులు పెచ్చులుగా ఊడి పోవడం వలన వర్షాలకు కిందికి నీరు లీకై వస్తుందని అన్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల కాలనీలో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తాగునీటి సౌక ర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్



చేశారు. ఈ కార్యక్రమంలో ఆప్ నిర్మల్ టౌన్ కో కన్వీనర్ పట్నం సాయికుమార్, మహిళా నాయకురాలు షబానా బేగం, సోఫీ ఇమ్రాన్, అఖీఫ్ ఖాన్, మహ్మద్ ముసేబ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల భద్రతపై ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

**మొదటి పేజీ తరువాయి :**ప్రజల భద్రత విషయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని రాష్ట్ర డీజిపి అంజనీ కుమార్ పోలీస్ అధికారులకు సూచించారు. నెలవారి సమీక్షలో భాగంగా శనివారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా నుండి జిల్లా ఎస్పి సురేష్‌కుమార్ ఐపీఎస్ పాల్గొన్నారు. రాష్ట్రంలోని శాంతిభద్రతల గురించి పోలీస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డీజిపి మాట్లాడుతూ ప్రజలకు భద్రత విషయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని పోలీస్ అధికారులకు సూచించారు. నిషేధిత మత్తు పదార్థాల విషయంలో ప్రత్యేక దృష్టి కనబరచాలని , పోలీస్ సిబ్బంది ప్రజలకు ఎళ్లప్పుడు అందుబాటులో ఉండలని , పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతీ ఫిర్యాదుల పట్ల గౌరవంగా వ్యవహరించి సమస్యను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించే దిశగా కృషిచేయాలని పేర్కొన్నారు. కేసుల విషయంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని పేర్కొన్నారు. సైబర్ నేరాలపై ప్రజలకు నిత్యం అవగాహన కార్యక్రమాలు ఏరాష్టఉ చేసి ప్రస్తుతం సైబర్ నేరగాళ్లు ఏ విధంగా నేరాలకు పాల్పడు తున్నారో వివరిస్తూ ప్రజలను ఎప్పుట ికప్పుడు అప్రమత్తం చేయాలని సూచించారు. మహిళలు, చిన్న పిల్లలపై అఘా యిత్యానికి పాల్పడే



వారికి త్వరిగతిన చట్టపరంగా శిక్షలు పడేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. వర్షాకాలంను దృష్టిలో ఉంచుకొని పోలీస్ అధికారులు మరియు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని నది తీర ప్రాంతాలలో పలు జాగ్రత్తలు వహించేలా ప్రజలకు సూచనలు ఇవ్వాలని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) అచ్చేశ్వర్‌రావు, ఆసిఫాబాద్ డిఎస్పి శ్రీనివాస్, కాగజ్‌నగర్ డిఎస్పి కరుణాకర్, ఎస్‌బి ఇన్స్‌పెక్టర్ రాణా ప్రతాప్, డిసిఆర్‌బి ఇన్స్‌పెక్టర్ పవన్‌కుమార్, సీఐలు బుద్దే స్వామి, నాగరాజు, శ్రీనివాస్, సురేష్, నరేందర్, సాదిక్‌పాషా, మల్లేష్, ఆర్ఐలు భరత్ భూషన్, కిరణ్, పెద్దయ్య, ఎస్ఐలు దీకొండ రమేష్, మధుకర్, సాగర్, లావణ్య, సందీప్, ఆర్ఎస్ఐ ఒదేలు, డీపిఓ ఏఓ శ్రీనివాస్‌రెడ్డి, డిపిఓ సిబ్బంది, ఐటికోర్ సిబ్బంది, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కాల్పుల సంఘటనను నిరసిస్తూ ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ఆందోళన

పెద్దపల్లి, ప్రభాతవార్త.

బీమ్ ఆర్మీ నేత చంద్రశేఖర్ ఆజాద్‌పై ఇటీవల జరిగిన కాల్పుల సంఘటనను నిరసిస్తూ ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ఆందోళన జరిగింది. బీమ్ ఆర్మీ, ఆజాద్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో జంతర్ మంతర్‌లో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు బీమ్ ఆర్మీ కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ ధర్నాకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు మద్ధతుగా నిలిచారు. పెద్దపల్లి ఎంపీ డాక్టర్ బోర్లకుంట వెంకటేష్ నేతతోపాటు నాయకులు కొత్త ప్రభాకర్ రెడ్డి, రాములు, మన్నె శ్రీనివాస్ రెడ్డిలు ఆందోళనలో పాల్గొని మద్ధతు పలికారు. ఈ సందర్భంగా ఎంపీ వెంకటేష్ నేత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దళిత



పక్షపాతి, దళిత బంధు ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాల మేరకు కాల్పులకు గురైన బీమా ఆర్మీ నేత చంద్రశేఖర్ ఆజాద్‌ను బిఆర్ఎస్ పార్టీ తరుపున పరామర్శించి, జంతర్ మంతర్ వద్ద చేస్తున్న ఆందోళనకు మద్ధతు తెలిపేందుకు పాల్గొన్నామని తెలిపారు. దళిత పక్షపాతి కెసిఆర్ సారథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో దళితుల సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా పని చేస్తూ దళిత బంధు వంటి గొప్ప గొప్ప పథకాలు దళితులకు అందిస్తూ వారి అభివృద్ధికి తోడ్పడుతా ఉంటే బిజెపి పాలిత రాష్ట్రాలలో మాత్రం దళితుల హక్కులపై పోరాటం చేసే వారిపైన కాల్పులు జరపడం సిగ్గు చేటని, బిజెపి ప్రభుత్వం దళిత వ్యతిరేక ప్రభుత్వం అని, బిజెపి పార్టీ దళితుల కోసం చేసిన ఒక్క పథకమైన దేశంలో బిజెపి పాలి రాష్ట్రాల్లో ఉందా అని ప్రశ్నించారు.

నిర్మల్ వార్త

# కొత్త కలెక్టరేట్‌కు బస్సు సౌకర్యం

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి ఆదేశాల మేరకు నిర్మల్ బస్టాండ్ నుంచి కొత్త కలెక్టర్ ఆఫీసు వరకు సోమవారం నుంచి బస్ సౌకర్యం కల్పిస్తున్నట్లు డిపో మేనేజర్ ఎన్.సాయన్న తెలిపారు. నిర్మల్ బస్టాండ్ నుంచి ఉదయం 10 గంటలకు బయలుదేరి, మంచిర్యాల చౌరస్తా, ఏఎన్‌రెడ్డి కాలనీ కమాన్, దివ్యనగర్ కమాన్, నటరాజ్ మిల్‌గుండా బయలు దేరుతుందని, తిరిగి సాయంత్రం 5.45 గంటలకు కలెక్టరేట్ నుంచి బయలుదేరి నిర్మల్ బస్టాండ్ చేరుకుటుందని డిపో మేనేజర్ పేర్కొన్నారు. ఛార్జి 20 రూపాయలు ఉంటుందని, నెలవారీ రూట్‌పాస్ తీసుకుంటే 850 రూపాయలు అవుతుందని, ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పర్చుకోవాలని డిపో మేనేజర్ తెలిపారు.

# జిల్లా కలెక్టర్ ఈవీఎం,వీవీ ప్యాట్ల గోదాం పరిశీలన

నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా కేంద్రంలోని నూతన కలెక్టరేట్ సమీపంలో గల ఈవీఎం, వీవీప్యాట్లను, గోదాంను జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి శనివారం రోజు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఈవీఎం, వీవీప్యాట్ల స్ట్రాంగ్ రూమ్ వద్ద పటిష్టమైన భద్రత ఏర్పాట్లను చేపట్టడం జరిగిందని తెలిపారు. కలెక్టర్ వెంట సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.

# రెవెన్యూ డివిజన్ సాధన కోసం 6వ రోజుకు చేరిన రిలే దీక్షలు

బోథ్, ప్రభాతవార్త:

మండల కేంద్రాన్ని రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని బోథ్ పట్టణ ప్రజలు చేపట్టిన రిలే దీక్షలు 6వ రోజుకు చేరింది. శనివారం దీక్షలో కూర్చున్న మాల సంఘం సభ్యులు మాట్లాడారు. మండలాన్ని రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని తరలిపోయిన కార్యాలయాలను తిరిగి వచ్చేలా చూడాలన్నారు. శిథిలావస్థకు చేరుకున్న ఆయా కార్యాలయాల నిర్మాణ పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు మద్దతు ఇవ్వని నాయకులకు రానున్న ఎన్నికల్లో సరైన సమాధానం చెప్పాల్సి ఉంటుందని తెలిపారు. ఈ రిలే దీక్షలో మాల సంఘం సభ్యులు ఎరోల్ల రమేశ్, దాసరి గంగయ్య, బత్తుల ఊశన్న, కర్ణాకర్, హర్షరవి, కుర్మే దేవేందర్, గంగారాం, సతీష్, శేఖర్; సంతోష్ పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా ప్రజా పరిషత్ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య ఆరోగ్యశాఖ,పంచాయితీ రాజ్ అధికారులు సమన్వయంతో పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజాపరిషత్ చైర్‌పర్సన్ న్యాలకొండ ఆరుణ అన్నారు. శనివారం జడ్పి కార్యాలయంలో చైర్‌పర్సన్ అధ్యక్షతన జిల్లా స్థాయి సంఘ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ భారీ వర్షాల సందర్భంగా మారుమూల గ్రామలలో ఉన్న గర్భిణీలను జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి తగు వైద్య సేవలు అందించాలని అధికారులకు సూచించారు. నివాస ప్రాంతలు పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. డెంగ్యూ,మలేరియా,టైఫాయిడ్,ప్రబలకుండా వార్డులలో గ్రామలలో ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని సంబందిత అధికారులకు అదేశించారు. ప్రతి శుక్ర మంగళవారం డ్రైడే పాటించాలన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్ధులకు నాణ్యమైన ఆహారం అందే విధంగా ఉన్నతాధికారులు పర్యవేక్షించాలని అన్నారు. సంక్షేమ హాస్టలలను తనీఖి చేసి సమస్యలను పరిష్కరించాలని అన్నారు.ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసేలే వ్యవసాయ అధికారులు రైతులను చైతన్యం చేయాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా చిన్నారులకు గర్భిణిలకు సంతులిత పోషక ఆహారం అందించాలని సంక్షేమ అధికారులకు సూచించారు. జిల్లాలో నిర్మాణంలో ఉన్న అభివృద్ధి పనులను ఎప్పుటికప్పుడు సమీక్షిస్తూ సకాలంలో పనులు పూర్తయ్యేల అన్ని ప్రభుత్వ శాఖలు ఇంజనీరింగ్ అధికారులు కృషి చేయాలని అన్నారు.

**- మహిళలకు సఖీ కేంద్రం ద్వారా సేవలను అవగాహన కల్పించాలి**

జిల్లాలో మహిళలపై వేదింపులు,గృహ హింస,వరకట్నం లైగింక దాడులు,పోక్స్, సీనియర్ సిటిజన్ పై వేధింపులు జరగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.బాల్య వివాహలు జరగకుండా గ్రామలలో పట్టణాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. మహిళలకు సఖి కేంద్రం ద్వారా అందించే సేవలను ప్రజలకు అవగాహన కల్పిస్తు మహిలలో అత్మ విశ్వసం పెంపోందే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. బాధిత మహిలళకు సరైన న్యాయం జరిగే విధంగా కృషి చేయాలని సఖి కేంద్రం నిర్వహకులు సూచించారు.ఈ సమావేశంలో వైస్ చైర్మన్ సిద్దం వేణు, తంగళపెల్లి జడ్పిటిసి మంజుల, కత్తెరపాక ఉమ, చందుర్తి జడ్పిటిసి నాగం కుమార్, సిఈవో గౌతం రెడ్డి, విజయ, చాంద్ పాషా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బిఎల్‌ఓలు విధులు సక్రమంగా నిర్వర్తించాలి

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

బిఎల్‌ఓలు విధులు సక్రమంగా నిర్వర్తించినప్పుడే బూత్ లెవల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో ఎన్నికలు సజావుగా నిర్వహించడానికి వీలుంటుందని ఆర్డీఓ మధుమోహన్ అన్నారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు పెద్దపల్లి అసెంబ్లీ నియోజక వర్గం స్థాయి బూత్ లెవల్ ఆఫీసర్ శిక్షణా కార్యక్రమంలో భాగంగా సుల్తానాబాద్ మండల పరిధిలోని 60 మంది బిఎల్‌ఓలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పెద్దపల్లి రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ మధు మోహన్ మాట్లాడుతూ బిఎల్‌ఓల పాత్ర ఎన్నికల ప్రక్రియ మొత్తానికి బూత్ లెవల్ ఆఫీసర్ మూలాధారమని, బిఎల్‌ఓలు తమ విధిని పూర్తి స్థాయిలో నిర్వహించినట్లయితే ఎన్నికలు సజావుగా నిర్వహించడాననికి వీలవుతుందని, ప్రస్తుతం రెండవ ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం ప్రారంభమైందని, ఇందులో భాగంగా అక్టోబర్ 1, 2023 వరకు 18 సంవత్సరాలు నిండిన వారందరూ ఓటు హక్కుకు అర్హులని, అదేవిధంగా ఓటర్ల జాబితాలో పేరు లేని వారు కూడా ప్రస్తుతం నమోదు చేసుకోవచ్చని, ఈ విషయాల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని బిఎల్‌ఓలకు సూచించారు. ప్రస్తుతం ఇచ్చే శిక్షణ కార్యక్రమంలో మారినటువంటి నిబంధనల గురించి ఓటర్ల జాబితా సవరణలో చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి పూర్తి స్థాయిలో శిక్షణ అందిస్తున్నారని, ఈ శిక్షణను సద్వినియోగం చేసుకొని, పూర్తి స్థాయిలో ఓటర్ల జాబితా సవరణ చేపట్టాలని, పూర్తి చేయాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అసెంబ్లీ లెవల్ మాస్టర్ ట్రైనర్స్ రాంరెడ్డి, శ్రీనివాస్, రాజేందర్, శశికాంత్ రెడ్డి, రాజయ్య, సుదర్శన్ పాల్గొన్నారు.

## అనాథ కుటుంబానికి గోవింద రావు ఆర్థిక సహాయం

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం కిష్టం పేట గ్రామానికి చెందిన పోలాస లత శ్రీనివాస్ ఇద్దరు అనారోగ్యంతో మృతి చెందగా, వీరికి ఇద్దరు కవల పిల్లలు వివేక్, సిద్దార్థలు అనాథలుగా మారడంతో అమ్మమ్మ దేవేంద్ర అన్ని తానై పోషించడంతో విషయం తెలుసుకున్న నీటి పారుదల శాఖ విశ్రాంతి ఎస్ఇ గోవింద రావు శనివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి 11వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. గోవింద రావు కిష్టంపేట గ్రామాన్ని సందర్శించి, అనాథ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయడంతో గ్రామస్తులు గోవింద రావును అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంబిరి కల్పన నరేష్, గ్రామ యువకులు పాల్గొన్నారు.

## లింగంపేటలో పోలీసుల వాహనాల తనిఖీలు

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం లింగంపేట గ్రామంలో శనివారం సాయంత్రం చందుర్తి ఎస్ఐ జిల్లెల రమేష్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా వాహనాల ధ్రువీకరణ పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్‌లు లేని వారికి జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రమేష్ మాట్లాడుతూ వాహన దారులు తప్పకుండా వాహనాల ధ్రువీకరణ పత్రాలు, డ్రైవింగ్‌లైసెన్స్‌లు కలిగి ఉండాలని సూచించారు. మద్యం తాగి వాహనాలు నడపవద్దని కోరారు. అలాగే వాహనాల నెంబర్‌లు ట్యాంపరింగ్ చేయవద్దని, అలాంటి వారిపై చట్ట రిత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ధాన్యం కొనుగోళ్లలో అవకతవకలపై సభ్యుల ఆగ్రహం

**- వాయిదా పడ్డ సర్వసభ్య సమావేశం**

చందుర్తి, ప్రభాతవార్త.

ధాన్యం కొనుగోళ్లలో అవకతవకలు జరిగాయని సింగల్ విండో చైర్మన్ వచ్చే సమాధానం చెప్పాలని సభ్యులు పట్టుబట్టడంతో సర్వసభ్య సమావేశాన్ని వాయిదా వేశారు. శనివారం చందుర్తి మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపిపి బైరగోని లావణ్య రమేష్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జోగాపూర్ ఎంపిటిసి మ్యాకల గణేష్, బండపల్లి ఎంపిటిసి గడ్డం రణదీర్ రెడ్డిలు మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లలో జరిగిన అవకతవకలపై ప్యాక్స్ చైర్మన్ వచ్చి నివేదిక అందజేయాలని సభ్యులు పట్టుబట్టారు. రైతుల నుంచి నలబై రెండున్న కిలోలకు తూకం వేసినప్పటికీ రైస్ మిల్లర్లు అదనంగా కోతలు విధించారని, దీంతో రైతులు పెద్ద ఎత్తున నష్టపోయారని సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల సభకు సింగల్ విండో చైర్మన్లు గైర్హాజరు కాగా, ఎంపిపి ఫోన్‌లో వారితో మాట్లాడగా, అందుబాటులో లేమని చెప్పడంతో సమావేశాన్ని ఎంపిపి వాయిదా వేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రవీందర్, ఐకెపి ఎపిఎం రజిత, ఐసిడిఎస్ సూపర్ వైజర్ శంకరమ్మ, ఉప తహశీల్దార్ లీలారాణి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## తాటిపల్లిలో ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభం

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండలం తాటిపల్లిలో మహిళలకు ఫాతిమా నగర్ ఆడో రేషన్ సొసైటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని శనివారం మల్యాల ఎస్ఐ కుమారస్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సొసైటి ఆధ్వర్యంలో మహిళలకు ఉచితంగా శిక్షణ ఇవ్వడం అభినందనీయమని, మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని శిక్షణ ద్వారా లబ్ధిపొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాటిపల్లి సర్పంచ్ బింగి జోత్స్న, ఎంపిటిసి అనిత, సిసి రజని, మల్లేశం, శ్రీనివాస్ రెడ్డి, రమేష్, రూప స్రవంతి, మౌనిక, సొసైటి డైరెక్టర్ సిస్టర్ పీత పాల్గొన్నారు.

## కలెక్టర్ కలిసిన అర్‌డివో

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



సిరిసిల్ల డివిజన్ నూతన ఆర్డివో అనంద్ కుమార్ శనివారం ఆర్‌డివో కార్యాలయంలో భాద్యతలు స్వీకరించారు.బాధ్యతల స్వీకరణ ముందు జిల్ల కలెక్టర్ అనురాగ్ జయం తిని కలెక్టరేట్‌లో చాంబ ర్‌లో మర్యాపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాం అంద జేశారు. అనంతరం కలెక్టర్ నూతన ఆర్డివోకు శుభాకాంక్షలు తెలిపారు.

## వరద ముంపు ప్రాంతలను సందర్శించిన మున్సిపల్ చైర్‌పర్సన్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని వరద ముంపు ప్రాంతాను శనివారం మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ పరిశీలించారు.గత ఐదు రోజల నుండి కురుస్తున్న భారి వర్షాలకు ముంపు గురి అయిన శాంతినగర్,శ్రీనగర్ కాలనిలను పరిశిలించి,నీటి మళ్ళించే విధంగా కచ్చా కాలువను పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ కొత్త చెరువు మత్తడి నీటిని శ్రీనగర్ కాలిన మీదుగా కచ్చా కాలువ ఏర్పాటు చేసి రిజర్వాయిర్‌లోకి మళ్లించడం జరిగిందన్నారు. ప్రధాన మురికి కాలువలో నీటి ప్రవాహం ఇబ్బంది లేకుండా కాలువలోని షీల్డ్‌ను తోలగించి ముందస్తు చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. ప్రజలకు అవసరమైన సహాయ సహకారలు అందించేలా ప్రజా ప్రతి నిధులు అధికార యంత్రంగం అప్రమత్తంగా ఉండాలని మంత్రి కేటిఆర్ సూచనలు చేస్తు తగిన చర్యలు తీసుకోంటున్నారని తెలిపారు. పాత ఇండ్లు శిధిల వస్తు ఇండ్లులో ఉండకుడదని సూచించారు.ఈ పరిశీలినలో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, కౌన్సిలర్ దిగంబర్, మురళి, డిఈ ప్రసాద్, జిందం చక్రపాణి, ఇరిగేషన్ అధికారుల తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరించాలని ఎంపిపికి వినతి పత్రం అందజేత

చందుర్తి, ప్రభాతవార్త.



తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ చందుర్తి మండల కేంద్రంలో చందుర్తి, రుద్రంగి మండలాల గ్రామ పంచాయతీ కార్మికులు నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ దీక్షలు శనివారంతో 17వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా తమ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లాలని ఎంపిపి బైరగోని లావణ్య రమేష్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మల్యాల నర్సయ్య మాట్లాడుతూ గతంలో కార్మికులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చాలని అన్నారు. గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు నెలకు 19వేల రూపాయల వేతనం ఇవ్వాలని, మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు పది లక్షల ప్రమాద బీమా ఇవ్వాలని, అర్హత కలిగిన కారోబార్లను జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా నియమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు మామిడి నరేష్, కిరణ్ కుమార్, లక్ష్మి నర్సయ్య, గంధం ప్రదీప్, పోతు రాజేశం, పెద్ద ఎత్తున గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు. వీరికి మండల ప్రజాప్రతినిధులు సంఘీభావం ప్రకటించారు.

# నిరుపేదలకు డబుల్‌బెడ్‌రూం ఇల్లు అందించాలి

**ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :**

జిల్లాలో నిరుపేదలకు డబుల్ బెడ్‌రూం ఇల్లు అందించాలని బీజేపి జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని బీజేపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. డబుల్ డబుల్‌బెడ్ రూం ఇండ్లను పేదలకు ఇస్తామని 9 సంవత్సాలు గడిచిన జిల్లాలో ఎవరికి కూడా ఇవ్వలేదని ఆరోపించారు. కనీసం కట్టిన ఇడ్లను ప్రజలకు కేటాయించకుండా సీఎం కేసిఆర్ ప్రజలకు మభ్యపడుతున్నారని విమర్శించారు. ఇప్పటికైనా అర్హులను గుర్తించి ప్రతీ ఒక్కరికి డబుల్ బెడ్‌రూం ఇల్లు అందించాలని డిమాండ్ చేశారు. ఇండ్ల స్థలం ఉన్న వారికి మూడు లక్షలని అందిస్తామని చెప్పిన ప్రభుత్వం ఇండ్ల స్థలం లేని వాళ్లకు సైతం ఇండ్ల



స్థలం కేటాయించి కట్టుకోవడానికి మూడు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై బీజేపి ఆధ్వర్యంలో ఈనెల 24న కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి జిలాళ్ల కలెక్టర్లు వినతిపత్రం అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ధోని శ్రీశైలం, మురళీధర్, కోట్నాక విజయ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆత్మారాం నాయక్, తాలూకా కన్వీనర్ సొల్లు లక్ష్మి, ఆసిఫాబాద్ మండల అధ్యక్షులు శ్రీధర్, తితరులు పాల్గొన్నారు.

# పంటల రక్షణకు జాగ్రత్తలు తీసుకోవాలి

**.. ఏఓ రామకృష్ణ**

**కాగజ్‌నగర్ రూరల్ , ప్రభాతవార్త :**

గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా రైతులు పంట రక్షణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయాధికారి రామకృష్ణ అన్నారు. శనివారం కాగజ్‌నగర్ మండలంలోని కడంబా, ఆరెగూడ, మోసం గ్రామాల్లో పంట పొలాలను, పత్తి చేనులను సందర్శించి పంటల రక్షణపై జాగ్రత్తలు, పురుగుముందుల పిచికారి చేసే సమయంలో తీసుకోవాల్సి న జాగ్రత్తలపై రైతులకు పలు సూచనలు, సలహాలు చేశారు. మొక్కల సాళ్ల మధ్య నీరు నిల్వకుండా బయటకు పోయేలా చర్యలు అధిక వర్షాల వలన ప్రతీ మొక్కలు పసుపు రంగులోకి మారే అవకాశం ఉన్నందున దీనిని అధిక మించడానికి మొక్క వయస్సు ను బట్టి 10 గ్రాముల పోటాషియం నైట్రేట్ లేదా 19:19:19 లీటరు నీటిలో కలిసి పిచికారి చేయాలని అన్నారు. అదే విధంగా పంట ఎదుగుదలను పెంచడానికి వర్షాలు తగ్గిన వెంటనే 25 కిలోల యూరియా 10 కిలోల పోటాష్ ఎరువులను మొక్కకు ఐదు సెంటీమీటర్ల దూరంలో చేసుకోవాలని అన్నారు. అదే విధంగా రైతులు పురుగు ముందులు పిచికారి చేసే సమయంలో చేతికి రక్షణ కవచాలు పెట్టుకోవాలని, మూతికి మాస్క్ తప్పనిరిగా పెట్టుకోవాలని సూచించారు. గాలి విచే దివకు ఎదురుగా వెళ్లి స్ప్రే చేస్తే చాలా ప్రమాదకరమని తెలిపారు. పురుగు మందులు స్ప్రేచేసే ముందుగా స్ప్రే డబ్బాని శుభ్రంగా కడగాల తెలిపారు. కండ్లకు ఎలాంటి హాని కలుగకుండా అద్దాలు పెట్టుకోవాలి, గడ్డి మందులో ఎలాంటి పురుగుమందు కలిపి కొట్టరాదని పురుగు మందులు పిచికారి చేసే సమయంలో ఎలాంటి పదార్థాలు (గుట్కా, అంబార్, అల్కాహాల్) తీసుకోకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఓ వెంట ఏఈఓ శైలేష్, రైతులు పాల్గొన్నారు.



## వరద పరిస్థితులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

*సిర్పూర్(టి) , ప్రభాతవార్త :*



గత మూడు రోజులుగా జిల్లాలో నిరంతరాయంగా కురుస్తున్న వర్షాల కారణంగా ఏర్పడుతున్న వరద పరిస్థితులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సిర్పూర్ (టి) తహసీల్దార్ రియాజ్ అలీ శనివారం రోజున వెంకట్రావ్‌పేట్‌లోని పెనుగంగ ఉప్పొంగుతుండడంతో పరిశీలించడం జరిగింది. ఆయన మాట్లాడుతూ ఒక ప్రకటనలో తెలిపారు. రాబోవు రెండు రోజులు కూడా వర్ష సూచనల ఉండడంతో వరద ప్రభావిత ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాలు ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, అధికార యంత్రాంగం ఎళ్లవేళలా అందుబాటులో ఉంటూ సహాయం చేసేందుకు సిద్ధంగా ఉంటుందని తెలిపారు. వరద పరిస్థితులపై ప్రజల సౌకర్యార్థం సిర్పూర్ (టి) మండలంలోని వెకంటరావుపేట్, హుడికిలి,దోర్పల్లి, పారిగాంల వద్ద పోలీస్ చెక్‌పోపోస్టలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఏ విధమైన సహాయం కోసమైనా ప్రజలు సంప్రదించవచ్చని అధికారులు ఎళ్లప్పుడూ అందుబాటులో ఉంటారని తెలిపారు. ఆయన వెంట ఆర్ఐ ముబ్బిన్ వార్డు సభ్యుడు ఇఫ్సాత్ హుస్సేన్, తహసీల్దార్ సిబ్బంది, దౌలత్, తదితరులు పాల్గొన్నారు.

## మూతికి నల్లగుడ్డలు కట్టుకొని నిరసన

*దహెగాం, ప్రభాతవార్త :*



గ్రామ పంచాతయీ కార్మికులు చేస్తున్న సమ్మె 17వ రోజుకు చేరుకున్న వారు మూతికి నల్లగుడ్డ కట్టుకొని నిరసన తెలియ జేస్తారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ మేము 17 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం మా సమస్యలను పట్టించుకోవడం లేదని, ప్రభుత్వం మా సమస్యలు తీర్చే వరకు సమ్మె ఆపేది లేదని దహెగాం మండల అధ్యక్షులు సందా రమేష్ అన్నారు. ఆయనలో పాటు ఉపాధ్యాక్షులు జాడి మల్లయ్య, ప్రధాన కార్యదర్శి జుమిడి రంఈందర్, కోశాధికారి రాజ్‌కుమార్ ఆయా గ్రామ పంచాయతీల కారోబార్‌లు కామేటిలు పాల్గొన్నారు.

## సీఐటియూ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

*ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :*




సీఐటియూ జిల్లా మహా సభలను జయప్రదం చేయా లని ఆ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముంజం శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలో సీఐ టియూ కార్యాల యంలో ఏర్పాటు చేసిన సమా వేశంలో పాల్గొని మాట్లాడారు. ఆగస్టు 6న కాగజ్‌నగర్‌లో నిర్వహించే సీఐటియూ జిల్లా మహాసభలో జిల్లా కార్మిక వర్గాల్లో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సీఐటియూ నాయకులు అల్లూరి లోకేష్, రాజేందర్, ఓదేలు తదితరులు పాల్గొన్నారు.

**కుమురంభీం ఆసిఫాబాద్ వార్త**

## మోకాళ్లపై నిలబడి జీపీ కార్మికుల నిరసన

*కాగజ్‌నగర్ రూరల్,ప్రభాతవార్త :*



కాగజ్‌నగర్ మండల ఎంపీడీఓ కార్యాలయం ఎదుట తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కాగజ్‌నగర్ మండలంలోని ఆయా గ్రామ పంచాయతీల కార్మికులు సమ్మె చేపడుతున్నారు. ఈ సమ్మె శనివారం నాటికి 17వ రోజుకు చేరుకోగా సమ్మెలో భాగంగా మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. నిరుద్యోగ జేసి జిల్లా కన్వీనర్ పొన్న రమేష్ కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సీఐటియూ జిల్లా ఉపాధ్యాక్షుడు ముంజం ఆనంద్ మాట్లాడుతూ గ్రామాల పరిశుభ్రతకు పాటు పడుతూ చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులు గత 17 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయమని అన్నారు. సమస్యలు పరిష్కరించకుంటే పోరాటం ఉధృతం చేస్తామని అన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించేంత వరకు సమ్మె కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బి. రమేష్, ధర్మయ్య, చైన్‌రావు, సుధాకర్ బాబు, భాస్కర్, లక్ష్మి, సంధ్య, భాగ్య, సోగల రాజ్‌కుమార్, గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## నాటిన ప్రతీ మొక్కని సంరక్షించాలి

*సిర్పూర్ (టి), ప్రభాతవార్త :*



సిర్పూర్(టి) మండలం లోని లోనవెల్లి గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన నర్సరిని శనివారం రోజున ఎంపీడీఓ రాజేశ్వర్ సందర్శించారు. ఆయన మాట్లాడుతూ త్వరలో ప్రారంభం కానున్న హరిత హారం కార్య క్రమా నికి మొక్కలు సిద్ధం చేయాలని ఎంపీడీఓ రాజేశ్వర్ అన్నారు. నర్సరీలో పెంచిన మొక్కలను చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయనతో పాటు సర్పంచ్ చంద్రకళ, ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ లెక్కల బండయ్య కారోబార్ బాలకిషన్ పాల్గొన్నారు.

## వంతెన మరమ్మతుల కోసం చర్యలు తీసుకుంటాం

*ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :*



తుంపెల్లి వారు వంతెన మర మ్మతుల కోసం చర్యలు తీసు కుంటామని ఎంపీపీ మల్లికార్జున్ స్థానికులకు భరోసా కల్పించారు. శని వారం తుంపెల్లి వాగు ఉధృ తంగా ప్రవ హిస్తున్న నేప థ్యంలో ప్రజల రాపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్ప డ్డాయి. ఈ నేపథ్యంలో ఎంపీపీ వంతెనను పరిశీలించారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు గత సంవత్సరం తుంపెల్లి బ్రిడ్జి చివరిలో వేసిన తాత్కాలిక రహదారి కొంత మీర కొట్టుకుపోయిందన్నారు. తాత్కాలిక రహదారికి సాధ్యమైనంత త్వరగా మరమ్మతులు చేపడతామన్నారు. ప్రజలకు ఇబ్బంది కాకుండా చేస్తామని తెలిపారు. వీరి వెంట సర్పంచ్‌లు వరలక్ష్మి, పున్నందాస్, దినకర్, పార్వతి భూమ్రాన్, ఉన్నారు.

ఆదిలాబాద్ వార్త

# జోగురామన్నకు సోయి ఉంటే ఈ పరిస్థితి ఉండేది కాదు

**– బీజేపీ జిల్లా అధ్యక్షులు పాయల్ శంకర్**



**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**
జోగురామన్నకు సోయి ఉంటే ఈ పరిస్థితి ఉండేది కాదని బీజేపీ జిల్లా అధ్యక్షులు పాయల్ శంకర్ అన్నారు. ఆదిలాబాద్ పట్టణంలోని బంగారుగూడ కాలనీ పూర్తిగా జలమయమైంది. ఈసందర్భంగా కాలనీలో శనివారం బీజేపీ జిల్లా అధ్యక్షులు పాయల్ శంకర్ పర్యటించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, అధికారులు అందరూ స్పందించి ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. ఇండ్లు దెబ్బ తిన్న వారికి ప్రత్యామ్నాయ ఇండ్లు నిర్మించాలి, ముందు ముందు ఇంకా వర్షాలు ఉన్నందున ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. అన్ని సేవా సంఘాలు, ప్రజలు ముందుకు వచ్చి ఇలాంటి విపత్కర పరిస్థితిలో ప్రజలకు అండగా ఉండి ప్రజలకు సేవ చేయాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీనివాస్, ముక్కెర శ్రీనివాస్, రత్నాకర్‌రెడ్డి, ముకుందరావు, సచిన్, శివ గోపి రాజు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరికలు



**బోథ్, ప్రభాతవార్త:**
మండలంలోని సొనాల గ్రామానికి చెందిన బీజేపీ కాంగ్రెస్ పార్టీల 70 మంది నాయకులు శనివారం బోథ్ శాసన సభ్యులు రాథోడ్ బాపురావు ఆదిలాబాద్ తన నివాసంలో ఆయా పార్టీలకు చెందిన నాయకులను గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకై పుట్టిన బీఆర్ఎస్ పార్టీకి తప్ప వేరే పార్టీలకు అభివృద్ధి చేసే చిత్తశుద్ధి ఉండదని, రానున్న రోజుల్లో దేశంలో అన్ని పార్టీలో ఉన్న నాయకులు బీఆర్ఎస్ పార్టీలో దేశాభివృద్ధిలో భాగస్వాములు అవుతారని తెలిపారు. ఈకార్యక్రమంలో బోథ్ నాయకులు పాల్గొన్నారు.

## పెన్‌గంగానది ఉగ్రరూపం



**జైనథ్, ప్రభాతవార్త:**
గత మూడు, నాలుగు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు పెన్‌గంగా ప్రవాహం ఉధృతి పెరుగుతుంది. మండలంలోని డోలారా వద్ద ఉధృతంగా పెన్‌గంగా నది ఉగ్రరూపం దాల్చింది. ఆదిలాబాద్ జిల్లాతో పాటు ఎగువన ఉన్న మహారాష్ట్రలో కురుస్తున్న వర్షాలకు నది ఉప్పొంగి ప్రవహిస్తుంది. దీంతో నది పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటూ అధికారులకు సూచిస్తున్నారు.

## ఉట్నూర్ బస్ డిపో పునరుద్ధరించాలి

**-బీఆర్ఎస్‌వీ జిల్లా అధ్యక్షులు ధరణి రాజేష్**

**-ఆదిలాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్‌కు వినతి**



**ఉట్నూర్, ప్రభాతవార్త:**
ఉట్నూర్ బస్ డిపో పునరుద్ధరించాలని బీఆర్ఎస్‌వీ జిల్లా అధ్యక్షులు ధరణి రాజేశ్ అన్నారు. శనివారం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఆదిలాబాద్ జిల్లా ఆర్టీసీ డిపో మేనేజర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం నుంచి ఉట్నూర్ బస్ డిపోలో బస్‌లను చాలా వరకు తగ్గించారని, గత సంవత్సరంలో 30 నుంచి 40 బస్‌డిపోలో బస్‌లు ఉండేవిఅని తెలిపారు. ఇప్పుడు టీఎస్ ఆర్టీసీ బస్‌లు 17, ప్రయివేట్ బస్సులు 16మాత్రమే ఉన్నాయని, బస్‌లను తగ్గించడం వల్ల ఉట్నూర్ పరిసర ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

## విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండండి

**- మండల ఎస్సై ధనశ్రీ**

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**
గత మూడు, నాలుగు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు మండల వ్యాప్తంగా రోడ్లు, వాగులు,వంకలు జలమయమయ్యాయి. మండల ప్రజలందరూ కూడా అప్రమత్తంగా ఉండాలని ప్రయాణాలు ఇప్పట్లో చేయొద్దని, బయటకెళ్లిన వర్ష సూచనలు గమనించాలని ఎస్సై ధనశ్రీ తెలిపారు. విద్యుత్ స్తంభాలను ముట్టుకోవద్దని, పురాతన ఇండ్లలో ఉండే వారు సురక్షితమైన స్థలంలో ఉండాలని, యువకులు గాని చేపలు పట్టే కార్మికులు గాని వాగుల్లో, చెరులలో దిగి స్నానాలు గానీ, చేపలు పట్టడం గానీ చేయ్యొద్దని సూచించారు. మండల ప్రజలందరూ కూడా సహకరించాలని ఎస్సై ధనశ్రీ ఒక ప్రకటనలో తెలిపారు.

## ప్రజలకు మేమెప్పుడు అండగానే ఉంటాం

**-ఆదిలాబాద్ మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్**



**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**
గత మూడు, నాలుగు రోజుల నుంచి కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి సమస్యలు తలెత్తిన పుర అధికారులను తక్షణమే సంప్రదించాలని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ సూచించారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పట్టణంలోని పలు కాలనీలలో శనివారం ఆయన విస్తృతంగా పర్యటించారు. స్థానిక జీఎస్ ఎస్టేట్, తాటిగూడ, గడియార్ మహల్, కేఆర్‌కే, హ్యాండిక్యాప్ కాలనీలలో పర్యటించి పరిస్థితులను సమీక్షించారు. లోతట్టు ప్రాంతాల్లోన పలువురిని ఇండ్లలోని నీరు వచ్చి చేరడంతో వారిని పునరావాస కేంద్రాలకు తరలించే దిశగా పలు ఆదేశాలు జారీ చేశారు. ఎటువంటి సమస్యలున్నా తమను సంప్రదిస్తే వాటి పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు పందిరి భూమన్న, కొండ గణేష్, సంజయ్ పాల్గొన్నారు.

## పూసాయి ఎల్లమ్మ ఆలయానికి భారీగా వరద నీరు



**జైనథ్, ప్రభాతవార్త:**
మండలంలోని పూసాయి గ్రామంలో ఎల్లమ్మ ఆలయానికి భారీగా వరద నీరు చేరుకుంది. గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా వరద నీరు చేరడం జరిగింది.ఎగువ నుంచి వస్తున్న భారీ వరద నీరు కారణంగా శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం చుట్టూ వరద నీరు చేరుకుంది.

## అంగన్‌వాడీ సెంటర్‌లోకి వరద నీరు

**-కొట్టుకపోయిన సామాగ్రి**

**జైనథ్,ప్రభాతవార్త:**
మండలంలోని కూర గ్రామంలో ఒకటవ అంగన్‌వాడీ సెంటర్‌లో భారీగా వరద నీరు చేరింది. దీంతో పిల్లల పోషకాహారం బియ్యం, పప్పు, పాలు, గుడ్లు, పిల్లలు ఆడుకునే ఆట వస్తువులతో సైతం చాట్ రిజిస్టర్, చాపలు, పలకలు పాడైపోయి నీటిలో కొట్టుకుపోయాయి.





## నిత్యావసర సరుకులు పంపిణీ



**బోథ్, ప్రభాతవార్త:**
గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మర్లపల్లి గ్రామంలో వరద నీరు భీభత్సం సృష్టించి దాదాపు 36 ఇండ్లలోకి వరద నీరు చేరింది. దీంతో రోడ్డున పడ్డ కుటుంబాలను ఆపిల్ స్వచ్ఛంద సంస్థ రాథోడ్ పార్వతి ఆ కుటుంబాలకు శనివారం నిత్యావసర సరుకులు పంపిణీ చేసి ఆకుటుంబాలకు భరోసా కల్పించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలను సందర్శించి తరగతి గదులకు అవసరమయ్యే సామాగ్రి చేకూరుస్తానని హామీ ఇచ్చారు. వీరితో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మణిపూర్ ఘటనలో కేంద్రం వైఫల్యం

**-25న బాధితులకు సంఘీభావంగా సిపిఐ నిరసన**

**-సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు**



ప్రభాతవార్త-హన్మకొండ

కేంద్ర ప్రభుత్వం వైఫల్యం వల్లనే మణిపూర్‌లో గిరిజన మహిళలపై అమానుష ఘటనలు చోటు చేసుకున్నాయని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు అన్నారు. శనివారం హనుమకొండ బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో పార్టీ జిల్లా కార్యవర్గ సమావేశం ఆదరి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ జులై 25న మణిపూర్ ఘటన బాధితులకు సంఘీభావం ప్రకటిస్తూ దేశ వ్యాప్తంగా సిపిఐ పిలుపు మేరకు నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్లు, జిల్లా కేంద్రాలలో ఈ నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. అలాగే ఆగస్టు 7న సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు పేదలకు ఇళ్ల స్థలాలు, ఇండ్లు, పింఛన్లు, రేషన్ కార్డులు, రైతుల రుణమాఫీ, నిరుద్యోగ భృతి తదితర అంశాలపై వేలాది మందితో ఛలో కలెక్టరేట్ నిర్వహించాలన్నారు. దేశంలో జాతీయ వాదం పేరుతో దళిత గిరజన ఆదివాసుల, మైనార్టీలపై పథకం ప్రకారం మూకదాడులు కొనసాగుతున్నాయని, మరొక పక్క ప్రజా సమస్యలపై గొంతెత్తుతున్న వారిఐ కేసులు పెట్టడం జరుతున్నదన్నారు. లౌకిక వాదం, ప్రజా స్వామ్యం, భారత రాజ్యాంగంపైన కేంద్ర ప్రభుత్వం వచ్చిన తొమ్మిది సంవత్సరాల నుంచి దాదులు నిరంతరం ఎక్కువ అవుతున్నాయని, విభిన్న సంస్కృతులు, సాంప్రదాయాలు, కుల మతాల కతీతంగా భారత రాజ్యాంగ ప్రకారం అందరికీ విద్య, వైద్యం కూడు, గుడ్డ అందరికీ ఇళ్ల స్థలాలు ఇప్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయన్నారు. కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలైన దాదాపు 32 సంస్థలను నీర్వీర్యం చేస్తూ ప్రైవేటు రంగానికి, బడా పెట్టుబడిదారులకు అప్పగిస్తూ దేశ సంపదను కొల్లగొడుతూ ప్రజా సంక్షేమాన్ని కేంద్ర ప్రభుత్వం మరిచిందని ప్రభుత్వ రంగ సంస్థలను భారత రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు పోరాడాలని అన్నారు. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, మండ సదాలక్ష్మి, ఉట్కూరి రాములు, కర్రె లక్ష్మణ్, మునగాల బిక్షపతి, నకిర్తే ఓదెలు, దుప్పటి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్ఫూర్తిని కలిగించిన.. మహనీయుడు దాశరథి

పరకాల, జులై 22, ప్రభాతవార్త



ఉద్యమకారులకు స్ఫూర్తిని కలిగించిన మహనీయుడు దాశరథి అని కళాభారతి నాటక సంస్థ అధ్యక్షుడు ఏరుకొండ రాందాస్ అన్నారు. సాహితిమిత్ర మండలి ప్రధాన కార్యదర్శి అడుప రాజు ఆధ్వర్యంలో పట్టణంలోని అమరదామంలో శనివారం మహాకవి దాశరతి 99వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలి మలి దశ ఉద్యమాల్లో దాశరథి మాటలు, పాటలు, ఎందరో ఉద్యమకారులకు స్ఫూర్తిని కలిగించిందన్నారు. కోటి రతనాల వీణ నా తెలంగాణ అనే గొప్ప పదాన్ని దాశరథి జైలులో రాసారని గుర్తు చెశారు. వట్టికోట అల్వారు స్వామితో కలిసి దాశరథి జైలులో మూడు నెలలు శిక్షణు అనుభవించిన సమయంలో బొగ్గుతో జైలు గోడలపై రజాకార్ల నిరంకుశత్వానికి వ్యతిరేకంగా కవితలను రాసారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బండారి రాజ్‌కుమార్, ప్రదీప్, క్రాంతి, లెనిన్, హరీష్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గీతా కార్మికులకు ప్రమాద భీమా కింద 10లక్షలు అందించాలి

**- మోకు దెబ్బ జాతీయ అధ్యక్షులు అమరవేణి నర్సాగౌడ్**



ప్రభాతవార్త- హన్మకొండ:

ప్రాణాలను అర చేతిలో పెట్టుకొని గీత వృత్తిలో కొనసాగుతున్న గీత కార్మికుల కష్టాలను ఆయన వివరించారు. శనివారం హన్మకొండలోని ఓ కళాశాలలో వరంగల్, హన్మకొండ జిల్లాల మహాసభలు జరిగాయి. ఈ సభల్లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పాలకులు పట్టించుకోవడం లేదని ప్రమాధవశాత్తు తాటి, ఇతర చెట్లపై నుంచి పడిన కార్మికులకు ప్రభుత్వం తగిన విధంగా నష్టపరిహారం అందించడంలో ప్రభుత్వం విఫలం చెందిందని అన్నారు. మెడికల్ బోర్డు షరతులు తొలగించాలని ప్రతి మండల కేంద్రంలో గౌడ కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేయాలని కల్లును మత్తు పానీయం నుంచి తొలగించాలని జనగాం జిల్లాకు సర్వాయి పాపన్న పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి దొమ్మెట రమేష్‌గౌడ్, కోశాధికారి బాలేశంగౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల రమేష్‌గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కట్టగాని రవీందర్‌గౌడ్, నాయకులు మచ్చిరాజుగౌడ్, గంప రాజేశ్వర్‌గౌడ్, సదానందం పాల్గొన్నారు.

# మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని రద్దు చేయాలి



ప్రభాతవార్త-హన్మకొండ:

మణిపూర్ మహిళాపై అత్యాచారం, హత్యలకు కారణ మైన మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని రద్దు చేయాలని హనుమకొండ ప్రజా సంఘాల ఐక్యవేదిక డిమాండ్ చేశారు. శనివారం హన్మకొండ పబ్లిక్ గార్డెన్ నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు మణిపూర్‌లో మహిళలను నగ్నంగా ఊరేగించి అత్యాచారం చేసిన సంఘటనకు వ్యతిరేకంగా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేపట్టిన అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన ధర్నా ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విసికె పార్టీ రాష్ట్ర అద్యక్షులు జిలుకర శ్రీనివాస్, మానవ హక్కుల వేదిక రాష్ట్ర కార్యదర్శి హరికృష్ణ, ప్రజాస్వామిక రచయిత్రల వేదిక జాతీయ కార్యదర్శి అనిశెట్టి రజిత, సిపిఐ నాయకులు వలీవులాఖాద్రీ, చైతన్య మహిళ సంఘం రాష్ట్ర కార్యదర్శి అనిత తదితరులు పాల్గొన్నారు.

# కళాశాల స్థాయిలోనే ఉన్నత లక్ష్యాలు ఏర్పర్చుకోవాలి



ఎడ్యుకేషన్ కేయూ, జూలై 22 ప్రభాతవార్త :

కళాశాల స్థాయిలోనే ఉన్నత లక్ష్యాలు ఏర్పర్చుకోవాలని కేయూ వీసీ ఆచార్య టి.రమేష్ అన్నారు. పింగళి ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీ బీఏ విద్యార్థిని తేజస్వివి, జాతీయ స్థాయి విద్యాసంస్థ గౌహతిలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో మాస్టర్ ఆఫ్ ఆర్ట్స్ ప్రవేశం లభించినందుకు గాను ఆమెను అభినందించారు. లక్ష్యానికి ఏది అడ్డంకు కాదని గొప్ప సంకల్పంతో ముందుకు పోవాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.చంద్రమౌళి, కళాశాల అధ్యాపకులు డాక్టర్ రామకృష్ణ పాల్గొన్నారు.

# వాగ్దేవి డిగ్రీ, పీజీ కళాశాలలో మంత్ర




ఎడ్యుకేషన్ కేయూ, జూలై 22 ప్రభాతవార్త :

నయీంనగర్, హన్మకొండలోని వాగ్దేవి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో మంత్ర-2కె 23పేరిట శనివారం రాష్ట్రస్థాయి ఎంబీఏ విద్యార్థుల సదస్సు నిర్వహించారు. కార్యక్రమ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన కేయూ వీసీ ప్రొ.టి.రమేష్ ఎంబీఏ విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ మేనేజ్‌మెంట్ వ్యూఆలను పబ్లిక్ పాలసీలతో అనుసంధానం చేసుకోవాలని సూచించారు. వివిధ సబ్జెక్టులను నేర్చుకుని జాతీయ, అంతర్జాతీయ క్రియాత్మక ఆలోచనలను, భాషా పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని అభిలాషించారు. అదేవిధంగా గౌరవ అతిథి ప్రొ.వరలక్ష్మి, ఐసెట్ కన్వీనర్ మాట్లాడుతూ విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకుని ఎంటర్ ప్రిన్యూయర్స్‌గా తయారుకావాలని ఆకాంక్షించారు. ప్రారంభోత్సవానికి కళాశాల ఎంబీఏ డైరెక్టర్ ప్రొ.కె.రాజిరెడ్డి అధ్యక్షత వహించగా మంత్ర-2కె23లో రాష్ట్రంలోని వివిధ ఎంబీఏ కళాశాలల నుంచి 200కు పైగా విద్యార్థులు హాజరై వివిధ మేనేజ్‌మెంట్ రంగాలైన యంగ్ మేనేజర్ అవార్డు, ఫైనాన్స్, హెచ్ఆర్.మార్కెటింగ్ బిజినెస్ క్విజ్, ట్రేజర్‌హంట్ వంటి వాటిల్లో పోటీపడినట్లుగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కెయు రిజిస్ట్రార్ ప్రొ.టి.శ్రీనివాసరావు చేతుల మీదుగా అవార్డులు, సర్టిఫికెట్లను, బహుమతులు ప్రధానం చేసినట్లు కళాశాల ఎంబీఏ అధిపతి డా.ఎస్.మహేందర్‌కుమార్ తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎ.శేషాచలం, వైస్‌ప్రిన్సిపాల్ డా.పి.హరేందర్‌రెడ్డి, ఎంబీఏ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్**

పర్వతగిరి, జులై 22, ప్రభాతవార్త

ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టళ్లలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ అన్నారు. శనివారం పర్వతగిరి మండలంలోని ఎస్సీ, ఎస్టీ హాస్టళ్లను సందర్శించారు. పర్వతగిరి మండలంలో ఉన్నటువంటి బాలుర వసతి గృహం యొక్క సమస్యలను పరిష్కరించాలని అన్నారు. అదేవిధంగా మండలంలోని ఎస్టీ హాస్టల్‌లో బాత్రూంలకు సరైనటువంటి డోర్స్ లేక విద్యార్థులకు ఇబ్బందులు పడుతున్నటువంటి పరిస్థితి ఉందన్నారు. హాస్టల్ వాతావరణం అంతా కూడా పచ్చని చెత్తతో చెదారంతో నిండి ఉన్నది కావున ఆ పచ్చని చెట్లలో విద్యార్థులు నడవాలంటే భయం భయంగా ఉందన్నారు. చెట్లలో పాములు, పురుగులు, తేళ్లు ఉండే పరిస్థితి ఉన్నది కాబట్టి అక్కడ ఉన్నటువంటి హాస్టల్ వార్డెన్లు స్పందించి డోజర్ పెట్టి అంతా శుభ్రం చేయించవల్సిందిగా కోరారు. కొన్ని రూములకు ఉన్న కిటీకీలు, ఉడి వస్తున్నాయి. అందువలన కిటికీలు లేకుండా ఉన్నటువంటి పరిస్థితి ఉందని తొందరగా అక్కడ ఉన్నటువంటి కిటికిలు పెట్టించి జాలీలు పెట్టాల్సిందిగా కోరారు. అందువలన విఙ్యార్థులకు సాయంత్రము అవ్వగానే దోమల బెడద ఎక్కువగా ఉన్నది అదేవిధంగా స్పోర్ట్స్ కిట్‌ను అందించాలని కోరారు. వెంటనే పేరుకు పోయిన సమస్యలను పరిష్కరించాలని లేనట్లయితే పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో యుగేందర్, ప్రణయ్, వంశీ, శ్రీకాంత్, బాలాజీ, జంపన్న, తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు.



# డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లను పరిశీలించిన మున్సిపల్ చైర్మెన్ ఈశ్వర్

**- ఇక్కడ నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తాం**

*నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :*

నిర్మల్ జిల్లా కేంద్రంలోని బంగల్‌పేట్ శివారులో గల నాగనాయిపేట్, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయం ఎదురుగా నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను శనివారం రోజు మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్ పరిశీ లించారు. ఈ సందర్భంగా మౌళిక వసతుల సదుపాయాలు, సమస్యల గురించి అక్కడి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు రోడ్డు మార్గం ఇబ్బందిగా ఉందని, తాత్కాలికంగా ప్రజలకు ఇబ్బందులు లేకుండా సమస్యను పరిష్కరిస్తాం అన్నారు. విద్యుత్ సరఫరాలో భాగంగా విద్యుత్ హై వోల్టేజీ,



లోవోల్టేజీ సమస్య ఉన్నందున వెనువెంటనే ఎలక్ట్రిసిటి డిఈ సంబంధిత సిబ్బందితో దగ్గరుండి విద్యుత్ సమస్యను పరిష్క రించా మన్నారు. ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని , పురపాలక సంఘం టోల్ ఫ్రీ నెంబర్ 7993396793 కి కాల్ చేయాలని, 24 గంటలు సేవలు ప్రజానీకానికి అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఆయన వెంట కౌన్సిలర్ మేడారం అపర్ణ ప్రదీప్, బిట్లింగు నవీన్, అడప విజయలక్ష్మి పోశెట్టి, ఆదుముళ్ల రమాదేవి పద్మాకర్, ముజాయిద్ చౌస్, పాల్దె మహేందర్, కమీషనర్ సివి ఎన్ రాజు, ఎలక్ట్రిసిటి డిఈ, ఏఈ హరి భువన్, కాంట్రాకర్ పూర్ఘన్, జాఫర్, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.



# విస్మరణకు గురవుతున్న ముదిరాజులకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలి

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్రంలో 45-50 లక్షల జనాభాతో అతిపెద్ద కులంగా ఉన్న ముదిరాజ్ కమ్యూనిటీ రాజకీయ ప్రాతినిధ్యంలో విస్మరణకు గురవుతుందని, ఇందులో ఎటువంటి సందేహం లేదని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధానకార్యదర్శి గుండ్లపల్లి శ్రీను ముదిరాజ్ అన్నారు. శనివారం రోజు తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ నాయకుల ఆధ్వర్యంలో తెలంగాణ శాసన మండలి వైస్ చైర్మెన్ బండ ప్రకాష్ ముదిరాజ్‌ని మర్యాదపూర్వకంగా కలిసి ఆయనతో మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉప ముఖ్యమంత్రి, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలుగా ఉన్న ముదిరాజ్‌లు తెలంగాణ రాష్ట్రంలో ఒక ఎమ్మెల్యే, ఒక ఎమ్మెల్సీకి మాత్రమే పరిమితం కావడం విస్మయానికి గురిచేస్తుందన్నారు. 9 డిసిసిబి చైర్మెన్‌లలో ఒక్కటి కూడా లేదు. 32 జిల్లాల పరిషత్ చైర్మెన్‌లలో ఒక్కటి కూడా లేదన్నారు. ఇప్పటి వరకు ప్రకటించిన 50 నామినేటెడ్ పోస్టులలో చివరి నిమిషంలో ఒక్క చైర్మెన్ పోస్టు దక్కటం ఆందో ళనకు గురి చేస్తుంద న్నారు. తెలంగాణ రాష్ట్రంలో మా జనాభాకు సమానంగా ఉన్న ఎస్సీ సోదరులకు 18 ఎమ్మెల్యే సీట్లు మూడు ఎంపీ సీట్లు రిజర్వ్ కాబడ్డాయన్నారు.



మాకంటే తక్కువ జనాభా ఉన్న గిరిజన సోదరులకు 9 అసెంబ్లీ సీట్లు, రెండు ఎంపీసీట్లు రిజర్వ్ చేయడం జరిగిందన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ దళిత గిరిజన సోదరులకు రిజర్వేషన్ ఇవ్వటాన్ని మేము స్వాగతిస్తున్నామని, వారి కంటే అత్యంత పేదరికంలో ఉన్న ముదిరాజులకు వారంతా కాకపోయిన ముదిరాజ్ జనాభా అధికంగా ఉన్న ఉమ్మడి మహబూబ్‌నగర్, ఉమ్మడి రంగారెడ్డి, ఉమ్మడి మెదక్ జల్లాల నుంచి కనీసం రెండు అసెంబ్లీ సీట్లు మిగిలిన ఉమ్మడి జిల్లాల నుంచి జిల్లాకు ఒక అసెంబ్లీ సీటు, అత్యధిక జనాభా ఉన్న మహబూబ్‌నగర్, మెదక్ జహీరాబాద్ పార్లమెంట్ స్థానాలు ముదిరాజులకు కేటాయిస్తు ఖచ్చితంగా ముదిరాజ్‌లు కూడా తమ సమస్యలు చెప్పుకోవడానికి రాజ్యాధికారంలో భాగస్వామి కావడానికి అవకాశం ఉంటుందన్నారు. లేనియెడల ముదిరాజ్‌లు కూడా అంతరించిపోయే అవకాశం ఉంటుందని, ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ జాతీయ అధ్యక్షులు కేసీఆర్, వివిధ రాజకీయ పార్టీల అధ్యక్షులు ముదిరాజ్‌లకు తగిన ప్రాతినిధ్యం కల్పిస్తారని తెలంగాణ ముదిరాజ్ మహాసభ బలంగా కోరుకుంటుందన్నారు.

## మణిపూర్‌లో మహిళలను నగ్నంగా ఊరేగించి హత్యచేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**- పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు సింగరి వెంకటేష్**

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



మణిపూర్ రాజధాని ఇంఫాల్‌కు 35 కిలోమీటర్ల దూరంలో ఉన్న నాంగ్ పోక్ సెక్మయ్ సమీపంలో మే 4న ముగ్గురు మహిళలను నగ్నంగా ఊరేగించి, గ్యాంగ్‌రేప్ చేసి హత్యచేసిన వారిని కఠినంగా శిక్షించాలని పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు సింగరి వెంకటేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన శనివారం రోజు విలేకర్లతో మాట్లాడుతూ పట్టపగలు కుకి తెగకు చెందిన ముగ్గురు గిరిజన మహిళలను నగ్నంగా ఊరేగించి హత్యచేసిన వారిని ఎంతమాత్రం విడిచిపెట్టవద్దని పేర్కొన్నారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నా మని, సభ్య సమాజం సిగ్గుపడేలా చేయడం దారుణమని రాకేట్ యుగంలో కూడా ఇలాంటి అనాగరిక చర్యలకు పాల్పడడం అటవిక రాక్షసి చర్యలకు పాల్పడడం దారుణమైన ఘటనఅని, ఇలాంటివి పునరావృతం కాకుండా ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. మణిపూర్ సిఎం బిరెన్ బాధ్యత రహితంగా మాట్లాడడం సరైన పద్దతి కాదని అన్నారు. దేశంలో మహిళలపై గిరిజనులపై, దళితులు, మైనార్టీలపై దాడులు మానభంగాలు హత్యలు, హత్యచారాలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయని మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, బయట తిరిగే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. ఇలాంటి ఘటనలు జరుగడం దురదృష్టకరమని అన్నారు.

## రెవెన్యూ డివిజన్ ఏర్పాటయ్యే వరకు ఉద్యమం ఆపేది లేదు

*బోథ్, ప్రభాతవార్త:*



మండల కేంద్రాన్ని రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని మండల నుంచి తరలిపోయిన ఆయా కార్యాలయాలను వెనక్కు తీసుకొచ్చి మండల యొక్క ఆస్తిత్వాన్ని కాపాడాలని రెవెన్యూ డివిజన్ ఏర్పాటు వరకు ఎట్టి పరిస్థితుల్లో ఉద్యమం విరమించేది లేదని సాధన సమితి సభ్యులు శనివారం స్థానిక ఎమ్మార్వో అతికొద్దిన్‌కి రెవెన్యూ డివిజన్ సాధన సమితి ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు

## స్వర్ణ జలాశయాన్ని సందర్శించి సూచనలు చేసిన జిల్లా కలెక్టర్

*సారంగాపూర్, ప్రభాతవార్త :*



సారంగా పూర్ మండ లం స్వర్ణ ప్రాజెక్టుని జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి శనివారం రోజు సంద ర్శించారు. సంబ ంధిత అధి కారు లతో మాట్లా డుతూ ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. జలాశయంలోకి ఇన్‌ఫ్లో, అవుట్‌ఫ్లో గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం భారీ వర్షానికి పొట్యా గ్రామ రహదారి కోతకు గురైన విషయాన్ని తెలుసుకుని పరిశీలించారు. కలెక్టర్ వెంట ఇరిగేషన్ ఈఈ రామారావు, ఎంపిడివో సరోజ, ఎమ్మార్వో సంతోష్‌రెడ్డి, ఎంపివో తిరుపతిరెడ్డి ఉన్నారు.

## అదనపు కలెక్టర్, ఆర్డీవోలకు ఆత్మీయ వీడ్కోలు

*నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :*



జిల్లా అదనపు కలెక్టర్‌గా విధులు నిర్వహించిన పి.రాంబాబు సేవలు మరువలేనివని జిల్లా కలెక్లర్ వరుణ్‌రెడ్డి అన్నారు. అదనపు కలెక్టర్, రెవెన్యూ డివిజినల్ అధికారిలను జిల్లా కలెక్టర్ ఘనంగా వీడ్కోలు పలికారు. జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు భద్రాచలం బదిలీ అయిన సందర్భంగా శుక్రవారం సాయంత్రం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి అదనపు కలెక్టర్ రాంబాబును శాలువతో సన్మానించి జ్ఞాపికను అందజేసి తను జిల్లాకు అందించిన సేవలు మరువలేనివని అన్నారు. జిల్లాలో 2 సంవత్సరాలకు పైబడి రెవెన్యూ వ్యవహారాలలో చాకచక్యంగా పనిచేసి విశేష సేవలు అందించారని కొనియాడారు. రెవెన్యూ డివిజనల్ అధికారి స్రవంతి ఆదిలాబాద్ బదిలీ అయిన సందర్భంగా ఆమెను కూడా శాలువతో సన్మానించి మెమోంటో అందజేశారు. అనంతరం అధికారులు అదనపు కలెక్టర్‌ను శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో లోకేష్, జిల్లా అధికారులు, తహసిల్దార్లు, కలెక్టరేట్ అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పోయిన సెల్‌ఫోన్లను సిఈఐఆర్ ద్వారా ట్రేస్‌చేసి బాదితులకు అప్పగింత

**- జిల్లా ఎస్పీ ప్రవీణ్ కుమార్**

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*




ఎవరైనా తమ సెల్‌ఫోన్లను పోగొట్టుకున్న, చోరీ బాధితులు తక్షణమే సిఈఐఆర్ (సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటి రిజిస్టర్) వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేస్తే పోయిన సెల్‌ఫోన్ తిరిగి పొందే అవకాశం ఉందని నిర్మల్ జిల్లా ఎస్పీ ప్రవీణ్ కుమార్ ప్రజలకు పిలుపునిచ్చారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సీఈఐఆర్ వెబ్‌సైట్ ద్వారా గుర్తించి స్వాధీనం చేసుకున్న 9 సెల్‌పోన్లను వాటి యజమానులకు ఎస్పీ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భగా ఎస్పీ మాట్లాడుతూ సెల్‌ఫోన్ పోగొట్టుకున్న, దొంగలించబడిన ప్రజలు అధైర్యపడకుండా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సిఈఐఆర్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ భైంసా కాంతిలాల్ పటేల్, నిర్మల్ డీఎస్పీ ఎ.గంగారెడ్డి, డిసిఆర్‌బి డిఎస్పీ రవీంధర్‌రెడ్డి, ఎస్బీ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్, డిసిఆర్‌బి ఇన్స్‌పెక్టర్ అజయ్‌బాబు, ఐటికోర్ ఇంచార్జి రవి కుమార్‌తో పాటు ఐటికోర్ విభాగం సిబ్బంది, సెల్‌ఫోన్‌ల యజమానులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎడతెరిపి లేని వర్షం

**- జలమయమైన గ్రామాలు**

*బేల, ప్రభాతవార్త:*

గత మూడు, నాలుగు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని పలు గ్రామాలు జలమయమయ్యాయి. గ్రామాల్లోని వాగు పొంగి పొర్లుతున్నాయి. దీంతో వాగు సమీపంలోని నివాస గృహాలలోకి వరద నీరు వచ్చి చేరుతుంది. ముఖ్యంగా భారీ వర్షాలతో లోతట్టు ప్రాంతాలైన ఖోగ్దూర్ పూర్తిగా జలమయమైంది. దీంతో గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు. ప్రతిక్షణం వరద నీరు పెరగడంతో నీటి పరివాహం గ్రామం వైపు అతివేగంగా దూసుకొని వస్తుంది. గ్రామ ప్రజలు, ప్రభుత్వం సహాయ చర్యలు చేపట్టాలని సర్పంచ్ సుధాకర్ చౌహాన్, గ్రామస్తులు కోరుతున్నారు.